




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 30 ఏప్రిల్ 2025 - పేజీలు 8


# తాగునీటి క్యాన్లు పరిశుభ్రత ఎంతవరకు సురక్షితం?

- తాగునీటిని వాటర్ క్యాన్లలో నిల్వ ఉంచవచ్చా.
- వాటర్ క్యాన్లు ఎంతకాలం వాడవచ్చు.
- మనం వాడే వాటర్ బబుల్స్ మంచివేనా
- వాటర్ క్యాన్సు బాటిల్స్ పై బి ఐ ఎస్, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నిబంధనలు ఉంటున్నాయా
- వాటర్ క్యాన్లను పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు

ప్రజలు నిత్యం వేలాది మంచినీటి ప్లాస్టిక్ క్యాన్లను ఈ వేసవిలో వినియోగిస్తున్నారు. ఈ క్యాన్లు ఎంతవరకు సురక్షితం అనే దానిపై పలు ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. వీటిని సక్రమంగా శుద్ధిచేసి వినియోగించుకోకపోతే వీటిని వాడే ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది. సత్తెనపల్లిలో సురక్షితం కానీ కలుషితంతో కూడిన మంచినీటి క్యాలెండర్ నీటి సరఫరా చేసి యాజమాన్యం ప్రజానీకానికి వినియోగిస్తోంది. వీటిపై అధికారుల నిఘా లేదు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ క్యాన్లను అసలు పరీక్షించిన దాఖలాలు లేవు. ఇలా సురక్షితం కాని కాళ్లు ఒక్క సత్తెనపల్లిలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్నాయి. ఈ క్యాన్లను సరిగా శుభ్రం చేయకపోవడం వల్ల కంటికి కనిపించని బ్యాక్టీరియా, వైరస్ ఇందులో చేరి రోగాలను కలిగిస్తున్నాయి. ఇలాంటి వాటర్ క్యాన్లను గుర్తించి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది...

- సత్తెనపల్లి మేజర్ న్యూస్:

గతంలో పట్టణాలకు మాత్రమే పరిమితమైన వాటర్ క్యాన్లు వాడకం ఇప్పుడు పల్లెటూర్లకు కూడా వ్యాపించింది. ఎక్కువ శాతం ప్రజలు వాటర్ క్యాన్ లను విరివిగా ఉపయోగిస్తున్నారు. మనం తాగటానికి వాడే వాటర్ క్యాన్లు వాటర్ బబుల్స్ సురక్షితమైనవేన అనేది మనం ఎప్పుడైనా ఆలోచించామా. ఎంతకాలం మనం ఈ వాటర్ క్యాన్లు ఎంతకాలం వాడవచ్చు అనే విషయం ప్రజలందరూ తెలుసుకోవాలి. వాటర్ క్యాన్లు 50 సార్లకు మించి వాడకూడదని, అలానే వాటర్ క్యాన్లను ఎండలో ఉంచకూడదని ఎండలో ఉంచినప్పుడు వాటర్ క్యాన్లలో ఉన్న బిపిఏ కరిగి నీళ్లలోకి చేరుతుంది అన్న విషయం ఎంతమంది ప్రజలకు తెలుసు. దానివల్ల చాలా ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వాటర్ ప్లాంట్ నిర్వహకులు సంవత్సరాలు తరబడి అదే కాలం పదేపదే వాడుతున్న పట్టించుకోని అధికారులు. అంతేకాకుండా ఎటువంటి సేఫ్టీ లేకుండా ఎండలో ఉంచుతున్నారు కొన్ని వాటర్ ప్లాంట్స్ నిర్వాహకులు. వాటిని శుభ్రం చేయుటకు వ్యవహరిస్తున్నారు. నేటి కాలం నెలలు తరబడి శుభ్రపరచకుండానే నేడు సప్లై చేస్తున్నారు. నీటితో నింపిన వాటర్ క్యాన్లు కానీ బబుల్స్ గాని ఎండలో ఉంచకూడదు వీటివల్ల చాలా రోగాలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. అలానే గిరుకుపోయిన, మురికి పట్టిన వాటర్ క్యాన్లను వాడటం చాలా రోగాలు వస్తాయి. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ 2024 అక్టోబర్లో సవరించన నిబంధనల ప్రకారం ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్ మినరల్ వాటర్ కూడా బి ఐ ఎస్ ధ్రువీకరణ

మిగతా 3వ పేజీలో





# సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక కార్డులు రూపకల్పన

- 60 ఏళ్లు నిండిన పురుషులు, 58 ఏళ్లు నిండిన మహిళలకు అవకాశం
- పది నిమిషాల్లోనే జారీ..
- అన్ని రకాల సేవలకు కార్డు దోహదం
- గ్రామ, వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకునే అవకాశం

3 లో





సీనియర్ సిటీ జన్లకు., వయోవృద్ధులకు డిజిటల్ కార్డులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గ్రామ ,వార్డు, సచివాలయం ద్వారా ఈ కార్డు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. సీనియర్ సిటిజెన్లు, దేశవృద్ధులు సమాచారం అందించిన వెంటనే ఈ కార్డులు ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నారు. 60 ఏళ్ళు నిండిన పురుషులు, 58 ఏళ్ళు నిండిన మహిళలకు ఈ కార్డులు అందజేయనున్నారు. ఈ కార్డులపై బ్లడ్ గ్రూపుతోపాటు, ప్రభుత్వ అత్యవసర సేవలకు సంబంధించిన వివరాలు పొందుపరుస్తారు. ఇందుకు రూ.40 ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. వయోవృద్ధులను గౌరవించడంతోపాటు, వారికి రవాణా, బ్యాంకింగ్ వ్యవస్థలో విసులుబాటు కల్పించేందుకు ఈ కార్డులు దోహద పడతాయని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అనేక సేవలను వినియోగించుకునేందుకు ఈ కార్డులు దోహదపడతాయి... - గుంటూరు జిల్లా నేటి దినపత్రిక, సూర్య బ్యూరో





# దాతృత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే జూలకంటి

- ప్రభుత్వ పాఠశాలలకు పునర్వైభవం తెచ్చేందుకు చేయూత..!
- పదో తరగతిలో టాప్స్‌గా నిలిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు
- లంచ్ విత్ కలెక్టర్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వరాల జల్లులు..!

**మాచర్ల, మేజర్ న్యూస్ :** నరసరావుపేట ప్రకాశ్ నగర్ లోని భవన చంద్ర టౌన్ హాల్ నందు మంగళవారం పల్నాడు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల నందు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీ, విద్యార్థులతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో లంచ్ విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ విద్యాలయాలకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు ప్రముఖ పాత్ర పోషించారు. నియోజకవర్గం పరిధిలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ కలిపి రూ.10 లక్షలు నగదు పురస్కారాలను ప్రకటించి, ఆదర్శంగా నిలిచారు. అలానే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో 85% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి రూ. 10 వేల నజరానా ప్రకటించారు. మాచర్ల నియోజకవర్గ ప్రభుత్వ విద్యా కీర్తి పతాకాన్ని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టి , 600 మార్కులకు 598, 596 మార్కులు సాధించిన విద్యార్థినీలు పావని, సమీరాలకు ఒక్కొక్కరి రూ. లక్ష రూపాయలు నగదు చెక్కులను వేదికపై ఎమ్మెల్యే జూలకంటి అందజేశారు. అలానే 600 కి 593 మార్కులు సాధించిన అమూల్య తో కలిపి 580 కి పైగా మార్కులు సాధించిన 13 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 50వేల నగదును నజరానా ప్రకటించారు. అంతేకాక, నియోజకవర్గ

మిగతా 3వ పేజీలో

## అన్నా క్యాంటీన్‌లో అన్నదానం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు 41 వ పుట్టినరోజు సందర్భంగా పిడుగురాళ్ల పట్టణ అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పిడుగురాళ్ల పట్టణ బీజేపీ నాయకులు ఆత్మకూరి కాశీ విశ్వనాథం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వున్నం నాగ మల్లికార్జునరావు హాజరై స్వయంగా తన చేతుల మీదుగా పేదలకు అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వున్నం నాగ మల్లికార్జున రావు మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్ లో ఎండ తీవ్రతకు తాళలేక త్రాగునీరు కొరకు పేదలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా పేదల కొరకు అన్నా కాంటీన్ కు ఎయిర్ కండిషన్ త్రాగునీటి కూలర్ వున్నం చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఉచితంగా అందజేస్తామని తెలియజేస్తూ, ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆత్మకూరి కాశీ విశ్వనాథం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటాన్ని అభినందించారు. పార్లమెంట్ సభ్యులు జన్మదిన వేడుకలు ఘనంగా ఏర్పాటు చేసుకోవడం ఎంపీకి ఇష్టం ఉండదని, జన్మదిన వేడుకలు సందర్భంగా పేదలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్షయపాత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లో ప్రతిరోజు పేదలు భోజనం కోసం ఎదురు చూస్తూ ఉంటారని అలాంటివారికి భోజనాలు అందజేసే కార్యక్రమం నిర్వహించాలని చెప్పటం శ్రీకృష్ణదేవరాయలు ఉదార స్వభావానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వున్నం డాక్టర్ మల్లికార్జున రావు, ఈ కార్యక్రమానికి అతిథులుగా పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దుర్గా వీరస్వామి, మద్దాలి సుబ్బయ్య , గుదే సతీష్ , రాష్ట్రస్థాయి క్రీడాకారుడు పిల్లి చెన్నారావు , సురేపల్లి అంజమ్మ, సాల్లూరి వెంకటేశ్వర్లు, అత్తులూరి రాము, సూరేపల్లి కోటేశ్వరరావు, కేవిబి ఆనంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎమ్ యూనివర్శిటీ విద్యార్థిమృతిపై సమగ్ర విచారణ జరిపించాలి : ఎస్ఎఫ్ఐ

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రైవేట్ యూనివర్సిటీ ఎస్ఆర్ఎంలో బీటెక్ సెకండియర్ చదువుతున్న సుభాష్ అనే విద్యార్థి ఒత్తిడి తట్టుకోలేక మృతి చెందడంపై అనేక అనుమానాలు ఉన్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ తెలిపారు స్థానిక బ్రాడీపేట ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవాల్సిన విశ్వవిద్యాలయాల్లో వరసగా ప్రైవేటు యూనివర్సిటీల్లో విద్యార్థులు మృతి చెందుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు విద్యార్థి మృతి పై సెట్టింగ్ జడ్జితో విచారం జరిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్కే సమీర్ నగర కార్యదర్శి ఎ.యశ్వంత్ పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం... కేసు నమోదు

**యద్దపాడు, మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని మర్రిపాలెం గ్రామానికి చెందిన యువతి అదృశ్యమైనసంఘటన పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం తో వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్. ఐ శివ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మర్రిపాలెంకు చెందిన గూడూరి ఆదియ్య ఈనెల 15వ తేదీ రాత్రి కుటుంబ సభ్యులంతా కలిసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. మరుసటి రోజు ఉదయం అంతా నిద్రలేచి చూడగా ఆదియ్య పెద్దకుమార్తె స్రవంతి ఇంట్లో కనిపించలేదు. దీంతో బంధువులు, స్రవంతి స్నేహితులను కలిసి ఆచూకీ కోసం గాలించారు. తన 18 ఏళ్ల కుమార్తె ఆచూకీ ఎక్కడా లభించక పోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో సోమవారం రాత్రి యువతి తండ్రి ఆదియ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

## ఉర్దూ భాషతో ఉజ్వల భవిష్యత్తు ఉంది

**గుంటూరు ఉర్దూ డి.ఐ, ఎం.డి. ఖాసిం**

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఉర్దూ భాషతో ఉజ్వల భవిష్యత్తు ఉందని గుంటూరు ఉర్దూ డి.ఐ, ఎం.డి. ఖాసిం అన్నారు. ఉర్దూ భాష అభివృద్ధి లో భాగంగా ఉర్దూ అకాడమీ గుంటూరు వారు ఉర్దూ భాష ప్రాముఖ్యతపై విడుదల చేసిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉర్దూ భాషతో ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఉర్దూ భాష ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ఉర్దూ భాషతో భారతదేశానికి విడదీయరాని అనుబంధం ఉందని, ఉర్దూ భాష ముస్లింల భాష కాదని భారతీయుల భాష అని, దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉర్దూ మాధ్యమంలో చదివించడానికి ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ కార్యాలయ సిబ్బంది షేక్ అక్బర్, ఫక్రుద్దీన్ అలీ, నయీమ్, రఫీ, అబ్దుల్లా ఖాన్, మెహబూబున్నీసా, మల్లికా సుల్తానా,నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన ఏర్పాటు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వెల్లడి
- ఎమ్మెల్యేలు, అధికారులతో గుంటూరులో సమీక్ష
- సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి
- పండుగ వాతావరణంలాఅపూర్వ స్వాగతం పలుకుదాం
- పలుచోట్ల నిర్మాణ పనులు పునః ప్రారంభం
- మంచినీరు, భోజన వసతులు పక్కా కల్పించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాజధాని ప్రాంతంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్మాణ పనులు పున:ప్రారంభించే కార్యక్రమానికి జిల్లా నుంచి తరలివచ్చే ప్రజానికానికి ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లు ప్రణాళిక బద్దంగా చేపట్టడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ మేయరు కోవెలమూడి రవీంద్ర , శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్ , అమర్నధ్ రెడ్డి, ఏలూరు సాంబశివరావు, రాష్ట్ర ఏపీఎంఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు తో కలసి మే 2వ తేదీన రాజధాని ప్రాంతంలో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గనే అభివృద్ధి పనుల పున:నిర్మాణ కార్యక్రమం సభకు జిల్లా నుంచి తరలివచ్చే ప్రజలకు చేపట్టాల్సిన ఏర్పాట్లుపై వివిధ శాఖల అధికారులు, కార్పోరేటర్లు, కూటమి నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి మాట్లాడుతూ రాజధాని నిర్మాణ పనుల పున: ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి పండుగ వాతావరణంలో అపూర్వ స్వాగతం పలికే కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేందుకు ఉత్సహాంగా ఉన్నారన్నారు. రాజధాని సమీపంలో ఉన్న జిల్లా నుంచే అత్యధికంగా గౌరవ ప్రధాన మంత్రి సభకు ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వేసవి కాలం దృష్ట్యా అవసరమైన రవాణా, మంచినీరు, భోజనాలు ఏర్పాటు విధులు కేటాయించిన అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. సభకు రాజధాని సమీప నియోజకవర్గాలు ప్రత్తిపాడు, తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల నుంచి అత్యధిక మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున దానికి



అనుగుణంగా రవాణా వాహనాలు సమకూర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సభకు నిర్దేశించిన సమయానికి బస్సులు బయలుదేరేలా, సకాలంలో వారికి భోజనాలు, మంచినీరు, మజ్జిగా అందించేలా పూర్తి స్థాయిలో కార్యాచరణ ప్రణాళికను సిద్దం చేసుకోవాలన్నారు. ఈ సభకు గుంటూరు పార్లమెంట్ నుంచే దాదాపు 2.25 లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమానికి వస్తారని అంచనా వేస్తున్నామని అన్నారు. సభకు విచ్చేసే వారిని బస్సుల్లో రవాణా సదుపాయం కల్పించడంతో పాటు ఒక్కొక్కరికి 6 లీటర్ల త్రాగునీరు, ఆహారం, మజ్జిగ వంటి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగే రాజధాని పునర్నిర్మాణం కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చే ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లపై రాష్ట్రమంత్రి బీసీ జనార్ధన రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారన్నారు. రాజధానిగా పున:నిర్మాణం చేయడానికి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మానవనరులు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పార్లమెంటు సభ్యులు పురంధరేశ్వరి సహకారంతో చేపడుతున్నారన్నారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు అమర్నాధ్ రెడ్డి మాట్లాడుతూ మే 2వ తేదిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజదాని పున:నిర్మాణ కార్యక్రమం సభను విజయవంతం చేయటానికి పెద్ద ఎత్తున తరలివచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించటానికి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. పత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిగా ప్రకటించి గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించారన్నారు. అమరావతిలో అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం భవనాల నిర్మించారని, అధికారుల క్వార్టర్లు నిర్మాణం, రహదారుల ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదిన పున: ప్రారంభించే సభకు అన్ని వర్గాల లక్షలాది మంది ప్రజలు పాల్గోనున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెల్ఫ్ ఫైనాన్స్ నగరంగా రాజధానిని తీర్చిదిద్దటం జరిగిందని, గత పాలకుల నిర్లక్ష్యం వలన అబివృద్ధి నిలిచిపోయిందన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ గతంలో రాజధాని లేని రాష్ట్రంగా అవహేళనల నుంచి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పండుగ వాతవరణంలో రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో పున: ప్రారంభించకోనున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయరు సజీలా, అదనపు కమిషనర్ ఓబులేషు, అడిషనల్ ఎస్పీ రమణ మూర్తి, డీటీసీ సీతారామిరెడ్డి, ఆర్టీసీ ఆర్ ఎం కృష్ణ కాంత్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, మెప్మా పీడీ విజయలక్ష్మీ , నగరపాలక సంస్థ కార్పోరేటర్లు, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుపొలంలో నవధాన్య విధానం అమలు చేయాలి

**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని మారేళ్ళవారిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకులు సైదయ్య సి.సి.లు వెంకట్రావు, హనుమంతురావు మాస్టర్ ట్రైనర్ తిరుపతిరావు యూనిట్ ఇంచార్జెస్ శివలక్ష్మి పాల్గొన్నారు. సైదయ్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో గ్రామంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్2025-26 నిర్వహించడం జరుగుతుందని గ్రామంలోని రైతులు, వ్యవసాయ కూలీలు ప్రతి ఒక్కరూ తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.ప్రస్తుతం రైతుల ఆచరిస్తున్న వ్యవసాయ విధానాల వలన భూమిలో కార్బన్ శాతం0.5కంటే తక్కువగా ఉందని దీనివలన రైతులు వాడే రసాయనక ఎరువులు పంటలు తీసుకుని స్థితిలో లేవని అంతేకాకుండా పంటలకు చీడపీడలు ఎక్కువగా వస్తున్నాయని దానివల్ల రైతులకు పెట్టుబడుల ఖర్చు పెరుగుతున్నాయని తెలియజేయడం



జరిగింది. రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించాలి అంటే ప్రకృతి వ్యవసాయ విధానంలో భూమిని సారవంతం చేసేందుకు పీఎండీఎస్ (నవధాన్యలు) విధానం ఆచరించాలని దీనివలన భూమిలో కర్బన శాతం పెరుగుతుందని తర్వాత వేయబోయే ప్రధాన పంటకు చీడపీడలు ఉధృతి తగ్గుతుందని భూమికి నీటిని పట్టి ఉంచే గుణం పెరుగుతుందని అంతేకాకుండా భూమికి పంట ఉత్పాదక శక్తిని పెంచే గుణం పెరుగుతుందని తెలియజేయడం జరిగింది. కావున ప్రతి రైతు ఈ విధానం ఆచరించాలని చెప్పినారు. శివలక్ష్మి మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించాలని దానిద్వారా భూమి సారవంతం కావడంతో పాటు ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవచ్చని తెలియజేస్తున్నారు. ప్రతి రైతు ఏటీఎం మోడల్స్ చేయాలని దీనివల్ల వారి కుటుంబాలకు అవసరమైన ఆకుకూరలు, కూరగాయలు దుంపజాతి వేసుకోవడం ద్వారా వారి కుటుంబానికి ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు వారికి ఆర్థికంగా కుటుంబం బలోపేతం అవుతుంది అని అన్నారు.ప్రకృతి వ్యవసాయ విధానములో గ్రామంలోని వీధులలో ప్రకృతి వ్యవసాయం చేయండి- భూమాతను కాపాడండి ఘనజీవామృతం ఉండగా యూరియా డిఏపి దండగ అంటూ నినాదాలు తో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి యూనిట్ ఇన్చార్జెస్ వేణుగోపాల్ హనుమంతరావు చిన్న నాగరాజు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ బిటీ నాయుడు

**తెనాలి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీగా బిటి నాయుడు మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఆయనను పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. నాయుడు ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు గా విధులు నిర్వహించారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయనను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కరిముల్లా, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగ సాంబి రెడ్డి, తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ కుదూస్, జనసేన పార్టీ నాయకులు హరిదాసు గౌరీ శంకర్ తదితరులు ఘనంగా సత్కరించారు.

# సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక కార్డులు రూపకల్పన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

ఏపీలోని కూటమి ప్రభుత్వం వయోవృద్ధుల కోసం సీనియర్ సిటిజన్ కార్డులను డిజిటల్ రూపంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందిస్తోంది. 60 ఏళ్లు నిండిన పురుషులు, 58 ఏళ్లు నిండిన మహిళలు ఈ కార్డు పొందడానికి అర్హులు. కార్డుపై బ్లడ్ గ్రూప్, అత్యవసర సంప్రదింపు నంబర్లు ఉంటాయి. పాస్‌పోర్ట్ ఫోటో, ఆధార్, బ్యాంకు ఖాతా, కుల ధ్రువపత్రంతో రూ.40 చెల్లించి సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కార్డుతో ప్రభుత్వ పథకాల్లో రాయితీలు, రవాణా సౌకర్యాలు, బ్యాంకింగ్ ప్రయోజనాలు పొందవచ్చు. వయోవృద్ధుల గౌరవాన్ని కాపాడేందుకు.. వారికి అనేక సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ముందడుగు వేసింది. రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సీనియర్ సిటిజన్ కార్డులను డిజిటల్ రూపంలో అందించే సేవలను ప్రారంభించింది. ఈ గుర్తింపు కార్డు 60 ఏళ్లు నిండిన పురుషులకు.. 58 ఏళ్లు నిండిన మహిళలకు జారీ చేయబడుతుంది. ఈ కార్డును ఉపయోగించి వృద్ధులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో అనేక రకాల సేవలను సులభంగా పొందవచ్చు.




**సీనియర్ సిటిజన్లకు కార్డులు..**
**పది నిమిషాల్లోనే జారీ**

ఈ సీనియర్ సిటిజన్ కార్డు కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదు, ఇది అనేక ముఖ్యమైన సమాచారాలను కలిగి ఉంటుంది. కార్డుపై లబ్ధిదారుల బ్లడ్ గ్రూప్, అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లను ప్రత్యేకంగా పొందుపరుస్తారు. ఏదైనా ఆరోగ్యపరమైన అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు ఈ వివరాలు తక్షణ సహాయం అందించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు చెబుతున్నారు.

ఈ కార్డును పొందడం చాలా సులభం. అర్హులైన వృద్ధులు తమ పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, కుల ధ్రువపత్రం వంటి అవసరమైన సమాచారంతో గ్రామ లేదా వార్డు సచివాలయాన్ని సంప్రదించాలి. నామమాత్రపు రుసుము కేవలం రూ.40 చెల్లించాల్సి ఉంటుంది. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయబడిన మొబైల్ ఫోన్‌ను వెంట తీసుకెళ్లడం తప్పనిసరి. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే, కార్డు జారీ ప్రక్రియ కేవలం పది నిమిషాల్లోనే పూర్తవుతుంది.

ఈ సీనియర్ సిటిజన్ కార్డు వయోవృద్ధులకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో రాయితీలను పొందడానికి ఇది ఒక ముఖ్యమైన గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుంది. తరచూ ఇతర గుర్తింపు కార్డులను వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. వృద్ధాశ్రమాల్లో సేవలు పొందడానికి ఈ కార్డు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఆర్టీసీ బస్సుల్లో 25 శాతం రాయితీ.. రైళ్లలో దిగువ బెర్త్‌లను పొందడానికి ఇది ఉపయోగపడుతుంది. బ్యాంకింగ్, పోస్టాఫీసుల్లో డిపాజిట్లపై సాధారణ వడ్డీ రేట్ల కంటే ఎక్కువ వడ్డీని పొందవచ్చు. కోర్టు కేసుల విచారణ తేదీల కేటాయింపు , పన్ను మినహాయింపు వంటి విషయాల్లో కూడా ఈ కార్డు ఉపయోగపడుతుంది. ఈ విధంగా.. సీనియర్ సిటిజన్ కార్డు వృద్ధుల జీవితాన్ని సులభతరం చేయడానికి ..ఈ కార్డులు దోహదపడతాయి.

# విలువలతో కూడిన విద్య అందించడమే లక్ష్యం: చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మంచి మార్కులతో పాటు విలువలతో కూడిన విద్యాను అందించేలా ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. విద్యా సంస్కరణల్లో భాగంగా మంత్రి లోకేష్ తల పెట్టిన మోడల్ స్కూల్స్ ద్వారా రానున్న రోజుల్లో దేశానికే ఆదర్శంగా ఏపీ మారబోతుందన్నా రాయన. నరసరావుపేట పట్టణం భువనచంద్ర టౌన్ హాల్‌లో జిల్లాస్థాయి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల అభినందన సభలో చీఫ్ విప్ జీవీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన 580కి పైగా మార్కులతో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులు అందర్నీ అభినందించారు. రాష్ట్ర సగటు కంటే



మంచిఫలితాలు సాధించినందుకు పల్నాడు జిల్లా విద్యార్థులు, టీచర్లను అభినందించారు. స్టేట్-1 ర్యాంకు పల్నాడు జిల్లా మాచర్ల ప్రాంతానికి రావడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. 598మార్కులు సాధించిన చంద్రికకు అభినందనలు. 596 మార్కులు సాధించిన సమీర, 593మార్కులు సాధించిన అమూల్యలకు ప్రత్యేక ప్రశంసలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఈసారి మంచిఫలితాలు వచ్చాయన్న జీవీ లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు తీసుకున్న తర్వాత పాఠశాల విద్య రూపురేఖలే మార్చుతున్నారని తెలిపారు. టీచర్ల నైపుణ్యా లు పెంపొందించేందుకు శిక్షణ ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల కోసం కార్యక్రమాలు నిర్వహించ బోతున్నారని అన్నారు. విద్యార్థి దశలోనే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, శాసనసభ్యులు అరవిందబాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పర్యటనతో ఏపీ అభివృద్ధిలో నవశకం: చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనతో అమరావతి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నవశకం ప్రారంభం కాబోతుందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వంలోనే అమరావతికి శంకుస్థాపన, అభివృద్ధి కార్యక్రమాలకు చేయూత ద్వారా ఆయన ఎంతో చేయూత నిచ్చారని, దురదృష్టవశాత్తు జగన్ హయాంలో అవన్నీ ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి అ అభివృద్ధి యజ్ఞం ప్రారంభించేందుకు మే 2న వస్తున్న ప్రధాని మోదీ సభ కోసం భారీ ఎత్తున జన సమీకరణ చేస్తున్నామన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఏపీ లీడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావుతో కలిసి వినుకొండలో జీవీ ఆంజనేయులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రధాని మోదీ సభ




విజయవంతం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు అన్ని నియోజకవర్గాల్లో ఎన్డీయే నాయకులంతా సమైక్యంగా పనిచేస్తున్నారన్నారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు వినుకొండ నియోజవర్గం వ్యాప్తంగా బస్సులు ఏర్పాటు చేశామన్నారు. వినుకొండ నియోజకవర్గం నుంచి 5 వేలమంది, పల్నాడు జిల్లా నుంచి 30 నుంచి 50 వేలమంది వస్తారని అంచనా వేస్తున్నామన్నారు . ఉమ్మడి గుంటూరు జిల్లా డీసీసీబీ ఛైర్మన్‌గా మక్కెన మల్లికార్జునరావుకు అవకాశం ఇచ్చినందుకు అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ.. అమరావతికి గతంలో అన్న ఆటంకాలను ప్రధాని మోదీ తొలగిస్తారని నమ్మకం ఉందన్నారు. పార్లమెంట్‌లో అమరావతికి సంబంధించి బిల్లును కూడా ఆమోదం తెలిపేలా చూస్తామని ప్రధాని హామీ ఇచ్చారని,,, కూటమి పాలన వచ్చాక రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్

**సర్టిఫికెట్లు అప్లోడ్ చేయడం తప్పనిసరి కాదు: మంత్రి నారా లోకేశ్**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని డీఎస్సీ అభ్యర్థులకు సర్టిఫికెట్ అప్లోడ్ చేయడంలో సమస్యలు ఎదురవుతుండటంతో ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. సర్టిఫికెట్లు అప్లోడ్ చేయడం తప్పనిసరి కాదని మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. అయితే వెరిఫికేషన్ సమయంలో ఒరిజినల్స్ సమర్పించాలని పేర్కొన్నారు. మొత్తం 16,347 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రిలీజవ్వగా మే 15 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశముంది. పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు జరగనున్నాయి.

## తాగునీటి క్యాన్లు పరిశుభ్రత ఎంతవరకు సురక్షితం?

(మొదటి పేజీ తరువాయి)

తప్పనిసరి. అంతేకాకుండా వీటిని తయారు చేసే కంపెనీలకు లైసెన్స్ మంజూరు చేసేటప్పుడు అధికారులు ఆ కంపెనీలో నేరుగా తనిఖీ చేయాలి. అలాగే సంవత్సరానికి ఒకసారి థర్డ్ పార్టీ వారితో తనిఖీలు చేయించాలి. మనం వాడే వాటర్ బాటిల్స్ కూడా బి ఐ ఎస్, ఉన్నాయా లేవా చూడాలి. వాటర్ క్యాన్లు కూడా బి ఐ ఎస్ సర్వే తప్పనిసరి. క్యాన్ వాటర్ పంపిణీ సంస్థకు లైసెన్స్ ఉందో లేదో చూసుకోవాలి. ఆన్లైన్లో దొరికే వాటర్ బాటిల్స్ లో టిడిఎస్ తక్కువ ఉంటుంది. తాగునీటి డబ్బాలు ఎండలో నిలబడటం వల్ల ప్లాస్టిక్లో ఉండే బిపిఏ కరిగి నీళ్లలో చేరుతుందని గుండె జబ్బులు ఇతర ఆరోగ్య సమస్యల వస్తాయని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. తాగునీటి డబ్బాలు శుభ్రం చేయకపోతే ఈకోలి, సాల్మొనెల్ల, లెజియోనెల్ల వంటి బ్యాక్టీరియాలకు ఆవాసాలుగా మారతాయి. క్యాన్లలో వాటర్ వెంటనే కుండల్లోకి, స్టీల్ బిందెలు లోకి మార్చుకోవాలి. నీటి క్యాన్స్ బబుల్స్ ఎప్పుడు శుభ్రం చేయాలి. ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు గీరుకుపోయిన ఎక్కువకాలం ఉన్న క్యాన్లు వెంటనే మార్చాలి. లేకపోతే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెప్తున్నారు. వాటర్ క్యాన్ల విషయంలో ఇంత జరుగుతున్న కనీసం వాటి గురించి ప్రశ్నించిన ఫుడ్ సేఫ్టీ అధికారే లేడు. ఇప్పటికైనా స్పందించి పనికిరాని వాటర్ క్యాన్లను వాడే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు ప్రజలు.

## దాతృత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే జూలకంటి

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో 85% ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి రూ. 10 వేల నజరానా ప్రకటించారు ఎమ్మెల్యే జూలకంటి.

**పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలి : ఎమ్మెల్యే జూలకంటి**

ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్ననాడే విద్యార్థులకు ఒక ప్రశాంతమైన వాతావరణంలో విద్య అందుతోందని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. పరిశరాలు పరిశుభ్రత, విద్యార్థుల్లో క్రమశిక్షణ ఉన్ననాడే ప్రభుత్వ విద్యలో అద్భుతాలు సాధించవచ్చునని వివరించారు. పాఠశాలలో విద్యార్థుల శాతం పెంచేందుకు ఉపాధ్యాయుల కీలక పాత్ర పోషించాలన్నారు. పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దినప్పుడే తల్లిదండ్రులు ప్రభుత్వ విద్య వైపు మొగ్గుచూపుతారని స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకొస్తున్న సంస్కరణలు దేశానికే ఆదర్శమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్సీ అలపాటి రాజా, ప్రభుత్వ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు అరవింద్ బాబు, డీఈవో ఎల్. చంద్రకళా, సర్వశిక్షా అభియాన్ ఏపీసీ వరద సుబ్బారావు, ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## 5 శాతం రాయితీతో ముందస్తుగా రూ.61.97 లక్షల పన్ను చెల్లించిన లలితా హాస్పిటల్స్

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 5 శాతం రాయితీతో ముందస్తు పన్ను రూ.61.97 లక్షల పన్ను చెల్లించిన లలితా హాస్పిటల్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) సంబందించిన ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించి పన్నుపై 5 శాతం, బకాయిలపై 50 శాతం వడ్డీ రాయితీ పొందేందుకు బుధవారం ఒక్కరోజే గడువు ఉందని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం లలిత హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ రాఘవ శర్మ ముందస్తు పన్నురూ.61.97 లక్షలు చెల్లిస్తూ రెవెన్యూ అధికారి సాదిక్ పాష, ఇన్స్పెక్టర్ కాశయ్యలకు చెక్ అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నును ముందస్తుగా ఏక మొత్తంగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని, ఈ నెల 30లోపు ఆస్తి పన్నుని ఏక మొత్తంగా చెల్లిస్తే పన్ను రాయితీ లభిస్తుందని తెలిపారు. ఇప్పటికే నగరంలో పన్ను చెల్లింపుదారులు రూ.48.33 కోట్లు చెల్లించారని తెలిపారు. ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్నుబకాయిలను ఒకేసారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారికి వడ్డీపై 50 శాతం రాయితీని కూడా ఈ నెలాఖరులోపు చెల్లించి పొందవచ్చని తెలిపారు. నగరంలోని ఆస్తి, ఖాళీ స్థలపన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు.



# ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదు

**▸▸ దేశానికి మతసామరస్యం ఎంతో అవసరం ▸▸ దేశంలో మత కల్లోలాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది ▸▸ ఉగ్రదాడిలో మృతిచెందిన జనసేన క్రియాశీలక సభ్యులు మధుసూధన్ కుటుంబానికి పార్టీ తరపున రూ. 50లక్షల ఆర్థిక సహాయం ▸▸ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**






**మంగళగిరి, మేజర్ న్యూస్:**
ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదని, దేశానికి మతసామరస్యం ఎంతో అవసరమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతక ముందు పెహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన జనసేనపార్టీ క్రియాశీలక కార్యకర్త మధుసూధన్ చిత్రపటానికి పార్టీ నేతలు పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... తెహల్గాం తీవ్రవాదుల కాల్పుల్లో చనిపోయిన 26 మందిలో జనసేన క్రియాశీలక కార్యకర్త మేడిశెట్టి మధుసూదన్ కూడా ఒకరన్నారు. కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదుల తూటాలు పేలితే దాని ప్రకంపనలు మాత్రం భారతదేశం అంతా పాకిందన్నారు. ఉగ్రవాదులు షికారుకు వచ్చినట్లు వచ్చి 26మందిని వేటాడి క్రూరంగా చంపేసి వెళ్లిపోయారని, మధుసూదన్ తలలో 40 బుల్లెట్లు దింపారంటే ఉగ్రవాదులు ఎంత దారుణంగా, క్రూరంగా వ్యవహరించారో అర్థమవుతుందన్నారు. ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదని, వారిని తీసివేయాలన్నారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన 26 మందిలో ఒకే ఒక్క ముస్లిం ఉన్నాడన్నారు. ఉగ్రవాదులు టార్గెట్ చేసి హిందువులను కాల్చివేశారని, హిందువుగా పుట్టడం వారు చేసుకున్న పాపమా? అని ప్రశ్నించారు.

దేశానికి సహనం ఎక్కువైందని, అతిసహనం కూడా మంచిది కాదన్నారు. ఎందుకు మౌనంగా ఉండాలని... సమాజంపై ప్రతి ఒక్కరూ నిరంతర పహారా కలిగి బాధ్యతగా ఉండాలన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కోవడం ఎంతో ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. మన ఆలోచన విధానం జాతీయవాదం అని, దేశంలో యుద్ధ పరిస్థితులు రావచ్చు రాకపోవచ్చునన్నారు. దేశంలోని కొందరు సెక్యులర్ వాదులు ఉగ్రవాదులు మతం అడిగి చంపలేదని చెబుతున్నారని, ఉగ్రదాడిపై వాస్తవాన్ని వాస్తవంగా చెప్పాలని, అంతేగానీ సన్నాయి నొక్కులు నొక్క వద్దని హితవుపలికారు. భారతదేశంలో కూర్చుని పాకిస్థాన్ ను ప్రేమిస్తున్నారని, పాకిస్తాన్ పై అంత ప్రేమ ఉంటే కాంగ్రెస్ నాయకులు పాకిస్తాన్ కు వెళ్లిపోవచ్చునన్నారు. పాకిస్తాన్ ఇస్లామిక్ నేషన్ అయితే ఇండియా హిందూ దేశమన్నారు. ఇండియాలో ఎంతోమంది ముస్లిం నాయకులు, ముస్లిం లు ఉన్నారని, ఏ రోజు వారిపై వివక్షత చూపించలేదన్నారు. అలాగే ముస్లింలకు ఏదైనా సమస్య వస్తే తామే గొంతుక అవుతామన్నారు. ఉగ్రవాదులు మత ప్రాతిపదికన చంపడం సహించలేమన్నారు. ఉగ్రవాదులకు తాను ఒకటే చెబుతున్నానని... ఇదివరకు భారతదేశం కాదని, సరికొత్త భారతదేశం అన్నారు. మీ ఇష్టానికి వచ్చి కాల్చివేస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు. అన్నింటికీ సిద్ధపడే తాము రాజకీయాల్లోకి వచ్చామన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు మధుసూదన్ కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. పార్టీ తరపున ఆయన కుటుంబానికి రూ.50లక్షల ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ లు కొణిదెల నాగబాబు, పిడుగు హరి ప్రసాద్, మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు తో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



## స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** నగరంపాలెం పరిధిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ఆధ్వర్యంలో ప్రజలకు మజ్జిగ పంపిణీ మంగళవారం జరిగింది. గత పది రోజుల నుండి ఈ మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. రెండు నెలలపాటు మజ్జిగతో పాటు మంచినీటిని కూడా పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు. తమ దాహార్తిని తీర్చుతున్నందుకు ప్రజలు స్టేట్ బ్యాంకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఆంధ్ర గాంధీ వావిలాల గోపాలకృష్ణయ్య : అంబటి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్ర గాంధీ వావిలాల గోపాలకృష్ణయ్య అంటున్నారంటే ఆయన ఎంత సింపుల్ గా ఉంటారో అర్థం చేసుకోవచ్చని అని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం వావిలాల గోపాలకృష్ణ 22వ వర్ధంతి పురస్కరించుకొని వావిలాల ఘాటు చేరుకొని ఆయన విగ్రహానికి పూల మాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఆయన స్వతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త మహా మనిషి అన్నారు. ఒక జత బట్టలు సంచిలో పెట్టుకొని ఎంత దూరమైనా ప్రయాణం చేసే వ్యక్తి గోపాలకృష్ణయ్య అన్నారు. ఎంత దూర ప్రయాణమైనా రైల్లోనే చేసే వాడని ఆయన స్వతంత్ర పోరాటంలో పాల్గొని పలు పర్యాయాలు జైలు జీవితాన్ని గడిపిన వ్యక్తిని కొనియాడారు. ఆయన ఇక్కడ పుట్టడం సత్తెనపల్లి కే గర్వకారణం అన్నారు. సత్తెనపల్లి శాసనసభ్యుడిగా పలు పర్యాయాలు పనిచేసిన వ్యక్తి వావిలాల. నేటి యువత ఆయన మర్చిపోతున్నారు అది చాలా దురదృష్టకర ఉన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఇంచార్జ్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి, నిమ్మకాయల రాజనారాయణ, రాయపాటి పురుషోత్తం తదితరు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలి మృతి

**మంగళగిరి, మేజర్ న్యూస్:**



మంగళగిరి మండలం రామచంద్రాపురం కు చెందిన శతాధిక వృద్ధురాలు ఆళ్ల కోటి రత్నమ్మ (104) సోమవారం రాత్రి మృతి చెందారు. ఆమె కుమారుడు ఆళ్ళ రంగారెడ్డి మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తగా పనిచేశారు. శతాధిక వృద్ధురాలు కోటి రత్నమ్మ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మృతి చెందిన చిట్టా ఈశ్వరమ్మ భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

గుంటూరు జిల్లా పిరంగిపురం వాసి గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిట్టా బాబుజి రెడ్డి అమ్మ గారైన చిట్టా ఈశ్వరమ్మ మరణించిన విషయం తెలుసుకున్న నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి, నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గుంటూరు మేయర్ డైమండ్ బాబు మరియు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టా ఈశ్వరమ్మ నివాళులర్పించిన డాక్టర్ గజ్జల



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయ భాస్కర్ రెడ్డి మాతృవియోగం. చిట్టా ఈశ్వరమ్మ ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామంలో మృతి చెందారు. ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి వారి తండ్రి గజ్జల బ్రహ్మారెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడాల శివారెడ్డి, సత్తెనపల్లి రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, 24 వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, జిల్లా యూత్ కార్యదర్శి గొల్లమూరి వెంకటరామిరెడ్డి, ముప్పాళ్ళ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మంగళవారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో జరిగిన కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ , సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను తీసుకురావడం జరిగింది అన్నారు. దీనికి వ్యతిరేకంగా రైతులు ప్రాణాలు అర్పించి రద్దు చేయించడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దొడ్డి దారిన అమలు చేస్తున్నారని విమర్శించారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో కార్మిక వర్గం పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల లను రద్దు చేయడం జరిగింది అన్నారు. కార్మికుల పట్ల నిరంకుశంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందని అన్నారు. 8 గంటల పని దినాన్ని మార్చేసి గంటలు పెంచడం జరిగిందని అన్నారు. ఎనిమిది గంటల పని దినం కోసం అనేక పోరాటాలు చేసి ప్రాణాలర్పించి మేడే రోజున సాధించుకోవడం జరిగిందని అన్నారు. అలాంటి హక్కులను కూడా కాల రాస్తున్నారని విమర్శించారు. ఏఐఎఫ్టీయూ న్యూ నాయకులు కే కోటేశ్వరరావు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో దేశంలోని నిరంకుశ కార్మిక చట్టాల రద్దు కోసం, కార్మిక హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. వైయస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఆర్ శ్రీనివాసరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే జీవన్ సాగర్ లు మాట్లాడుతూ కార్మిక



వ్యతిరేక విధానాలు ఆలంబిస్తున్న నరేంద్ర మోడీకి సారత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీకి గుణపాఠం చెప్పాలని అన్నారు. కాగా సమావేశంలో 15 రోజులు ముందు సమ్మె నోటీస్ ఇవ్వాలని, మే 17వ తేదీన బైక్ ర్యాలీ నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు,కార్మిక సంఘాల నాయకులు ఆర్ సాంబశివరావు,సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు, వివి జవహర్లాల్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ఆటో యూనియన్ నాయకులు టి శ్రీరాములు, భావన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు టి శ్రీనివాసరావు, ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే బుజ్జి బాబు, జి శ్రీనివాసరావు, సిఐటియు మంగళగిరి రూరల్ నాయకులు యు దుర్గారావు, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఎన్ నాగరాజు, డి అమరేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి థియేటర్ లో తూనికల కొలతల అధికారులు తనికి

**- రేటు ఎంతా అమ్మెడెంత ప్రశ్నించిన అధికారి**
**- అధికధరలపై ఆరా తీసిన అధికారి**




సత్తెనపల్లి మేజర్ న్యూస్: శ్రీలక్ష్మి థియేటర్ లో తూనికల కొలతల అధికారీ ఎస్ కె సైదా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి ఇంత దోపిడీనా 20 రూపాయల వాటర్ బాటిల్ 30 రూపాయల అని ప్రశ్నించారు. ఈ నెల 26 వ తేదీన ఓ వ్యక్తి సీఎంఓ కార్యాలయానికి అనుసంధానమైన పీజీఆర్ఎస్ సర్వర్ లో ఫిర్యాదు చేయడంతో తనిఖీ చేపట్టిన అధికారులు. గతంలో ఓసారి ఫిర్యాదు వస్తే సాధారణంగా చెప్పడం జరిగిందని, ఇది రెండవసారి కావున అపరాధ రుసుం విధించామన్నారు.ఇలా సత్తెనపల్లి నియోజకవర్గంలో ఎక్కడైనా,ఏ వస్తువైనా అధిక ధరలకు అమ్మినా,క్వాంటిటీ తక్కువ ఇచ్చి ఎక్కువ డబ్బులు వసూలు చేసిన యెడల ప్రజలు మా దృష్టికి తీసుకోని రావాలని, వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## మేడే వేడుకలు జయప్రదం చేయాలి

**-సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య**



తాడేపల్లి, మేజర్ న్యూస్: మే ఒకటో తేదీ నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేయాలని సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లి సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కంచర్ల కాశయ్య మాట్లాడుతూ అమెరికా దేశంలో చికాగో నగరంలో 1986లో 12 గంటల పనిని తగ్గించి 8 గంటల పని అమలు కోసం కార్మికులు చేసిన పోరాటమే మేడే అని అన్నారు.మే1న తాడేపల్లి టౌన్ రూరల్ ప్రాంతాలలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే మేడే వేడుకలు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య,షేక్ బాషా, కె.రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజా వేదిక నందు, మార్కెట్ యార్డ్ నందు మంగళ వారం నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నేత లావు శ్రీకృష్ణదేవ రాయలు జన్మదిన వేడుకల్లో కూటమి నాయకులు పాల్గొని కేక్ కట్ చేసే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యెల్లినేడి రామస్వామి, చౌటా శ్రీనివాసరావు, దరువూరి నాగేశ్వరరావు, సయ్యద్ పెద కరిముల్లా, గోగినేని కోటేశ్వరరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, కోమటినేని శ్రీనివాసరావు, ఆళ్ల సాంబయ్య, గన్నమనేని శ్రీనివాసరావు, రాంబోబు డే, సయ్యద్ మాబు, దూద్కే, బండారు నాగరాజు, స్టాలిన్, వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైల్వే గడ్డర్‌ను ఢీకొట్టిన టిప్పర్ లారీ

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

తాడేపల్లి పట్టణంలోని ముత్యాలు నగర్ ( ఎన్టీఆర్ కట్ట) బకింగ్ హామ్ కాలువ సమీపం లో రైల్వే అండర్ బ్రిడ్జి వద్దగల రైల్వే గడ్డర్ ను టిప్పర్ లారీ మంగళవారం ఢీకొంది. డ్రైవర్ మద్యం మత్తులో ఉండి వాహనం నడపడమే కారణమని వాహనదారులు చెబుతున్నారు. రెండు రోజుల క్రితం రాజధాని నుండి అక్రమంగా మట్టి తరలించడానికి ఉపయోగించిన టిప్పర్ లారీ అని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.తాడేపల్లి లోని ఓ రౌడీషీటర్‌కు చెందిన టిప్పర్ లారీగా భావిస్తున్నారు. చిల్లర దొంగతనాల నుండి రాజ ధానిలో మట్టి అమ్ముకొని కొద్దికాలంలోనే పెద్ద ఎత్తున సంపాదన మూటగట్టుకున్నాడనే ఆరోపణలు లేకపోలేదు. కాగా ప్రమాదానికి గురైన టిప్పర్ లారీ ప్రస్తుతం రైల్వే పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.



# సత్తెనపల్లిలో రోడ్డెక్కిన రైతన్న

## పురుగుమందుల డబ్బాలతో మిర్చి రైతుల ఆందోళన



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని తాలుకా సెంటర్ లోపురుగు మందుల డబ్బాలతో రైతులు ఆందోళన చేపట్టారు. సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడు చెందిన 70మంది మిర్చి రైతులనుల మిర్చి వ్యాపారి తిరుమల రావు మోసం చేశాడు.ఆ వ్యాపారి 600 క్వింటాళ్ల మిర్చి కొని రైతులకు నగదు చెల్లించలేదు.సుమారు రూ/50లక్షలు మోసం చేశాడని రైతులు ఆరోపంచారు.ఆ వ్యాపారిపై వారం కిత్రం పోలీసులు ఫిర్యాదు చేసారు రైతులు. వ్యాపారి పై కేసు నమోదు చేసిన పోలీసులు తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## ముగిసిన తలనీలాలు ఇ-టెండరు,సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పాట



పెదకాకాని మేజర్ న్యూస్:- పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం సంబంధించి 2025-27 ఆర్థిక సంవత్సరములకు వివిధ లైసెన్సు హక్కులకు సంబంధించి దేవస్థాన కళ్యాణకట్ట నందు భక్తులచే సమర్పించబడిన తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కునకు మంగళవారము బహిరంగ వేలము నిర్వహించిట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఇ-టెండరు ద్వారా ది.01.05.2025 నుండి ది.31.03.2026 కాలపరిమితికి రూ.45,55, 555/-లకు తమిళనాడు రాష్ట్రానికి చెందిన దురాయ్ ఎంట్రర్ ప్రైజెస్, ప్రొ.ముత్తుమోహన్స్, హెచ్చుపాటదారులైయున్నారని తెలిపారు. బహిరంగ వేలము పాటకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా పెదకాకాని గ్రూపు దేవస్థానముల కార్యనిర్వహణాధికారి కృష్ణంరాజు విచ్చేసినట్లు తెలిపారు.

## మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన పట్టణ సి.ఐ

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

పట్టణంలోని గాంధీ చౌక్ సెంటర్లో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని పట్టణ సీఐ నరహరి నాగమల్లేశ్వరరావు ప్రారంభించారు. ఈ మధ్యకి పంపిణీ గత ఆరు సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్త రామకృష్ణ, దేవరపల్లి కాశీ విశ్వనాథం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ నాగ మల్లేశ్వరరావు మాట్లా డుతూ ఎండాకాలం ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసి ఎంతోమంది దాహాన్ని తీరుస్తున్నారని ఇలాంటి మంచి కార్యక్రమాల్లో మమ్మల్ని కూడా పిలిచి నా ద్వారా ప్రారంభించటం ఎంతో ఆనందం ఇచ్చిందన్నారు.



కొత్త రామకృష్ణ మాట్లా డుతూ ప్రతి సంవత్సరం మజ్జిగ పంపిణీ తో పాటు త్వరలో మినరల్ వాటర్ ని రోజు మొత్తం ఎండాకాలం బాటసారిలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని దీనికి ప్రతిరోజు ఒక దాత సహకరించి మేము అడగ్గానే స్పందించి ఇస్తున్నారని వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ దేవతి సుబ్బారావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిల్లంచర్ల కళ్యాణ్, ఆర్యవైశ్య సంఘం సెక్రెటరీ దేవరపల్లి కాశీ విశ్వనాథ్, చెక్క రవికుమార్, స్వామి ప్రసాద్, దేవరపల్లి రాఘవ, తేజ, ఉప్పాల నవీన్ కుమార్, హరికృష్ణ, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి మీదకు ఒరిగిన కంకరు లోడు

## -తప్పిన ప్రాణనష్టం

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

కంకర లోడు తో వెళ్తున్న భారీ వాహనం (లారీ) అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఇంటి మీద కు దూసుకుపోయింది. ప్రాణ నష్టం ఏమి జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఉండవల్లి సెంటర్ వైపునుండి రాజధాని అమరావతి వైపు కంకర్లోడుతో వెళుతున్న భారీ వాహనం ఉండవల్లి పంచాయతీ కార్యాలయం సమీపంలో నీ మలుపు వద్ద అతివేగంతో అదుపుతప్పి ఇంటి మీదకు దూసుకుపోయింది.

డ్రైవర్ లారీని అతివేగంగా పోనీటమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. రాజధాని వెళ్ళటానికి ప్రధాని రహదారి ఇదే కావడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసం కూడా ఈ ఘటన జరిగిన ప్రాంతానికి దగ్గరలోనే ఉంది.




నిత్యం నీ మార్గంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. 400 గజాల దూరం ఇక్కడ రోడ్డు విస్తరణ జరగలేదు. గతంలో ఇదే ప్రాంతంలో లారీకి కల్వర్టుకి మధ్య ఇరుక్కొని ఓసైకిలిస్టు ప్రాణాలు కోల్పోయాడు. సంబంధిత అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు





**నరసరావుపేట, మేజర్ న్యూస్:**

నరసరావుపేట పట్టణంలోని 01 వార్డు చంద్రబాబు నాయుడు కాలనీనందు పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమనికి నరసరావుపేట శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. సైడ్ కాలువలలో పూడికను తీశారు ప్రజలతో కలిసి వారి సమస్యలను అడిగి తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రోజు నరసరావుపేట పట్టణంలోని వార్డులలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఐటీడీపి మరియు వార్డు నాయకులు కార్యకర్తలు వారి వార్డులలో పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొని చురుకుగా తమ సొంత పనిలా చేస్తున్నారని నరసరావుపేట పట్టణాన్ని సుందరగా ఉంచుట కొరకు కూటమి నేతలు కష్ట పడుతున్నారని తెలిపారు.

అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి రోజు తాము ప్రజల్లో ఉంటున్నామని ప్రజల సమస్యలు తెలుసుకొని సమస్యలు తీర్చే విధంగా పనులు చేస్తున్నామని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి 3వ శని వారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఇల్లు దగ్ధం బాధితురాలికి మంత్రి నారా లోకేష్ ఆర్థిక సాయం

### స్థానిక నాయకుల ద్వారా ఆర్థిక సాయం అందజేయించిన మంత్రి నారా లోకేష్

మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలోని కొత్తపాలెంకు చెందిన షేక్ నన్నిబి ఇల్లు ఈ నెల 25న ప్రమాదవశాత్తు కాలిపోయింది. ఇంటిలో వంట చేసే సమయంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకొని ఇళ్లు దగ్ధం అయింది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి నారా లోకేష్ మంగళవారం స్థానిక నాయకులను బాధితురాలి వద్దకు పంపించి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేయించారు. అలాగే ప్రభుత్వం నుంచి నిత్యావసర వస్తువులను నన్నిబికి అందజేయించారు. ఈ సందర్భంగా మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ బాధితురాలికి కూటమి ప్రభుత్వం తరుపున న్యాయం చేస్తామని, కొత్త ఇల్లు మంజూరుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ



అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, జనసేన పార్టీ అధ్యక్షులు నడపన దుర్గారావు, సీనియర్ నాయకులు మాదాల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, యామినేని సుధాకర్, షేక్ అమీర్ బెగ్, షేక్ ఖాసీం, షేక్ షామిరుల్లా, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:** నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని నరసరావుపేట పట్టణ డిఎస్పి కె నాగేశ్వరరావు. స్థానిక పల్నాడు బస్టాండ్ మంగళవారం ప్రారంభించారు. వద్ద గల బైపాస్ రోడ్డువద్దగల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిహెచ్ కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని నరసరావుపేట పట్టణ డిఎస్పి కే నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ ప్రాంతంలో ఈ చలివేంద్రం అటు ఇరు పోలిస్టేషనులకు వచ్చు వారికి సమీప బస్టాండ్ ప్రయాణికులకు ఆ ఏరియాలో ఉన్న విద్యార్థులకు వాహనదారులకు ఈ చలివేంద్రం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఈ ఎండలకు ం దాహం తీరే విధంగా ఇది ఎంతో మందికి ఉపయోగపడుతుందని భావించి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోరుగడ్డ అంబేద్కర్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు మాల మహానాడు, గ్రామాల ప్రజలు, బాటసారులు, విద్యార్థులు, పాల్గొని హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# విద్యతోనే ఉన్నత శిఖరాలు..

లి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఎమ్మెల్యే ముఖాముఖి

లి పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం..

వెల్దుర్తి, మేజర్ న్యూస్ : విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యను అభ్యసించి..,ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో, ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే జూలకంటి ముఖాముఖి నిర్వహించారు. అనంతరం పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సన్మానించి, అభినందించారు. ఇంకా ఉన్నతంగా ఎదగాలని ప్రశంస పత్రాన్ని అందజేశారు. రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను ప్రకటించారు. ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే కొద్దిసేపు చిట్ చాట్ చేశారు. పాఠశాలలో ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ విద్యలో నాణ్యత పెంచేందుకు.., ఎటువంటి అవసరతలు ఉన్న కచ్చితంగా తీరుస్తానని భరోసా ఇచ్చారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.., కూటిమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి



నారా లోకేష్ ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్య ఇస్తున్నారన్నారు. కష్టపడి చదివి.., తల్లిదండ్రులకు, పుట్టిన గడ్డకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. అలానే కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం పాఠశాలు మంచి మార్కులు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి కూడా ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు పై అవగాహన




మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి మండలం ఆత్మకూరు సచివాలయం 1 నందు గుడ్ షెఫర్డ్ సేవా సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఇన్చార్జి సిస్టర్ లతా ఆద్వర్యం లో బాలల పార్లమెంట్ యొక్క నిర్మాణము విధివిధానాలపై చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో జే ఇస్రాయెల్, అత్తోట పోతురాజు లు మాట్లాడుతూ బాలల పార్లమెంట్ ద్వారా పిల్లలకు సమాజం పట్ల, పిల్లలు ఎదుర్కొనే సమస్యలు వాటికి ఉన్న పరిష్కార మార్గాలను గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉచిత హెల్ప్ లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పించారు. నాగమణి మాట్లాడుతూ ఈ బాలల పార్లమెంట్ లో ముఖ్యంగా పిల్లలందరికీ టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పిస్తున్నాము అని అన్నారు. తద్వారా వారికి సమస్య ఎదురైనప్పుడు వారు ఈ నెంబర్స్ కు కాల్ చేసి వారి సమస్యలను తెలియపరచి సహాయం పొందగలుగుతారు అన్నారు. ఈ పార్లమెంటు యొక్క నిర్మాణము మొత్తం 30 మంది పిల్లలతో ఏర్పాటు చేయబడుతుందని ఈ గ్రూపులో 12 మంది లీడర్స్ ఉంటారని ఈ 12 మంది లీడర్స్ అందరూ కూడా వారి సమస్యలపై సంబంధిత అధికారులను కలుస్తారని తెలిపినారు. సచివాలయం ఇంచార్జ్ సెక్రెటరీ సెక్రెటరీ రమ్య, అంగన్వాడి సూపర్వైజార్ గంగ భవాని ఆశ వర్కర్ నాగేశ్వరి , ఈ కార్యక్రమంలో ఐదు గ్రామాల నుండి అంగన్వాడి టీచర్స్ ఆత్మకూరు సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్స్ గ్రామంలో ఉన్న మహిళలు పాల్గొన్నారు.

# మృతి చెందిన కార్మికులకు న్యాయం చేయాలి

- రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పుప్పాల



పెదకాకాని మేజర్ న్యూస్ :- తిరుపతి మంగళం సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి ప్రమాద వశాస్తు ముగ్గురు మరణించడం పట్ల రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఐదంతస్తుల బిల్డింగ్ పై నుండి కిందపడి దుర్మరణం చెందటం అధికారుల నిర్లక్ష్య వైఖరి అని అన్నారు. బాధ్యులైన అధికారులు మూడు స్లేర్లకే అనుమతినివ్వటం జరిగితే బిల్డర్ ఐదు స్టేయిర్లు బిల్డింగ్ కట్టడం జరుగుతూ ఉంటే చూచి చూడకుండా వదిలేయటం అత్యంత బాధాకరమన్నారు. జిల్లా కలెక్టర్ బాధ్యులైన అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టటం అభినందనీయం అన్నారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇప్పించి ఆదుకోవాలని , మూడు స్టేర్లకే ఆమోదం తీసుకున్న బిల్డర్ ఐదు స్టేర్లు నిర్మిస్తూ కార్మికులకు సరైన రక్షణ కవశాన్ని ఏర్పాటు చేయకుండా ముగ్గురి మరణానికి కారకుడైన బిల్డర్ పై చర్యలు చేపట్టడంతో పాటు బిల్డర్ నుండి బాధిత కుటుంబాలకు అదనంగా ఎక్స్గ్రేషియా ఇప్పించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునః ప్రారంభించి కార్మికులను ఆదుకునేందుకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రెండవ రోజు కొనసాగుతున్న సమ్మర్ క్యాంపులు

పెదకాకాని,మేజర్ న్యూస్ :

పెదకాకాని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 2వ,రోజు సమ్మర్ క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆనందరావు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ సమ్మర్ క్లాస్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విజేత ఐఐటి ఫౌండేషన్ స్కూల్ టీచర్ జ. వెన్నెల, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలు స్వశక్తితో రాణించి రాష్ట్రప్రగతిలో కీలకభాగస్వాములు కావాలి

: మాజీమంత్రి ప్రత్తిపాటి



యడ్లపాడు, మేజర్ న్యూస్:

ఆడబిడ్డలు ఇంటికే కాకుండా సమాజానికి కూడా వెలుగులు పంచాలంటే, స్వశక్తితో రాణించాలని అప్పుడే రాష్ట్రప్రగతిలో వారు కీలక భాగస్వాములు కాగలరని మాజీమంత్రి,చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్, ఈ.డబ్ల్యూ.ఎస్ కార్పొరేషన్ సహకారంతోమండల కేంద్రమైన యడ్లపాడులో ప్రారంభమైన ఉచిత కుట్టుమిషన్ శిక్షణా తరగతుల్ని మంగళవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం శిక్షణా తరగతులకు వచ్చిన మహిళలతో మాట్లాడిన ప్రత్తిపాటి వారి కుటుంబాల స్థితిగతులు తెలుసుకొని జీవన ప్రమాణాలు పెంపునకు పలు సూచనలు చేశారు. టైలరింగ్ తో పాటు, అనుబంధ పనుల్ని నేర్చుకొని, కుట్టుపనిలో బాగా రాణించాలని, మీకు మీరు ఉపాధి పొందడమే గాక, చుట్టూఉండేవారికి ఉపాధి కల్పించే స్థాయికి వెళ్లాలని ప్రత్తిపాటి తెలిపారు. పేద కుటుంబాలను వృద్ధిలోకి తీసుకురావడం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు P-4 విధానాన్ని తీసుకొచ్చాం న్నారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా ధృఢనిశ్చయంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గృహిణులు తమకు ఆసక్తిఉన్న అంశంలో శిక్షణ పొంది, తమలోని ప్రతిభతో కుటుంబాలను బాగుచేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.



ఆ దిశగా ఆలోచించే మహిళల కోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం త్వరలోనే వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానాన్ని తీసుకురానుందని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టిడిపిమండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, పార్టీ నాయకులు పోపురి రాఘవయ్య,పోపూరి రామారావు, వెంకట రత్తయ్య, కుర్రా రత్తయ్య, తోకల రాజేష్, నక్కా పోతురాజు, అంజేశ్వరరావు, అనితా భాయి, ఎంపీడీవో హేమలత మండల స్థాయి అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో జీవిత ఖైదు

పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:

ఓ గుర్తు తెలియని వ్యక్తిని దారుణంగా హతమార్చి రూ 380 రూపాయలు నగదును దోపిడీ చేసినట్లు నేరం రుజువవడంతో నిందితుడు పట్టణానికి చెందిన తన్నీరు అంకమ్మరావు ఎలియాస్ ముళ్లపందికి జీవిత ఖైదు రూ 15 వేల రూపాయలు జరిమానా విధిస్తూ స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ అధికారి నేతి సత్య శ్రీ మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 2023వ సంవత్సరం మే నెల 9వ తారీకు రాత్రి పట్టణంలోని గాంధీ పార్క్ ఎదుట గల బ్రహ్మానంద రెడ్డి మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద నిద్రిస్తున్న ఓ 55 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తిని నిందితుడు ఇటుకరాయితో మోది దారుణంగా హతమార్చాడు అతని వద్ద నుండి కొంత నగదు తస్కరించాడు. సంఘటన జరిగిన మరుసటి రోజు ఉదయం 6:30 గంటల సమయంలో 18 వ వార్డు ఇన్చార్జి విఆర్వో చల్లా చిరంజీవి ఘటనపై మొదటి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి ప్రాథమిక దర్యాప్తు అనంతరం కోర్టులో అభి యోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువడంతో హత్య కేసులో జీవిత ఖైదు 10000 జరిమానా, దోపిడీ కేసులు పది సంవత్సరాల కఠిన కారాకార శిక్ష రూ 5000 రూపాయలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువడింది. ప్రాసిక్యూషన్ ఏపీపీ దేశిరెడ్డి మల్లారెడ్డి నిర్వహించారు. కాగా నిందితుడు అంకమ్మరావు పలు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.

# నేటి సమాజంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం

- ఇండియన్ ఆర్చరీ క్రీడాకారుడు కొండూరు వెంకటాద్రి



పెదకాకాని, మేజర్ న్యూస్:- నేటి సమాజంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఉందనీ ప్రభుత్వం క్రీడాకారులకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తుందని ఇండియన్ ఆర్చరీ క్రీడాకారుడు కొండూరు వెంకటాద్రి అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్శిటీ నిర్వహించిన క్రీడా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతర్ కళాశాల నందు నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు వివిఐటియూ చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ తో కలసి పురస్కారాలు, ప్రశంస పత్రాలను అందించారు. వివిఐటియూ నుండి వివిధ జాతీయ అంతర్జాతీయ జట్లకు ఎంపిక కాబడ్డ విద్యార్థులను ఆయన అభినందించారు. ముఖ్య అతిధి వెంకటాద్రి మాట్లాడుతూ క్రీడలలో రాణించిన వారు చదువులో కూడా ముందజలో ఉంటారని అన్నారు. క్రీడలు మానసిక సంతోషం కోసం ఆడాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా. వై. మల్లికార్జున రెడ్డి మాట్లడుతూ క్రీడలు చదువులో భాగమనీ, క్రీడలను విద్యార్థులకు తప్పనిసరి అని తెలిపారు. క్రీడలలో విజేతలుగా నిలచిన విద్యార్థులను అభినందిచారు. కార్యక్రములో అకడమిక్స్ డీన్ డా.కె. గిరిబాబు, డీన్ డా.కె. సత్యన్నారాయణ, ఫిజికల్ డైరెక్టర్స్ డా. ఎన్.అరుణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇన్నర్ రింగ్ రోడ్ పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేస్తున్నాం

**ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:** ఇన్నర్ రింగ్ రోడ్ పెండింగ్ పనులను వేగంగా చేపట్టి అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ప్రజలు కూడా పనుల పురోగతికి సహకరించి ముందుకు వస్తున్నారని ప్రత్తిపాడు శాసనసభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు అన్నారు. మంగళవారం ఇన్నర్ రింగ్ రోడ్ 2,3 ఫేజ్ ల కనెక్టివిటి ప్రాంతమైన స్వర్ణభారతి నగర్ ప్రాంతంలో ఆక్రమణలు, బి.ఫారాల వారికి నిర్మాణ నష్ట పరిహార చెక్ లను అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ 12 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్ లో కేవలం 910 మీటర్లను విస్తరణ చేయకపోవడం వలన మిగిలిన రోడ్ ఏర్పాటు చేసినప్పటికీ ఉపయోగంలో లేకుండా ఉందన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ పూర్తీ అయితే పేరేచర్ల నుండి నగరంలోకి రాకుండా నేరుగా కాకాని రోడ్ జాతీయ రహదారికి వెళ్ళడానికి వీలవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇన్నర్ రింగ్ రోడ్ పనులను పూర్తి చేయడానికి పూనుకున్నామన్నారు. అందులో భాగంగా పెండింగ్ లో ఉన్న ప్రాంతంలో ఖాళీ స్తలాలతో కలిపి 385 ఆస్తులు ప్రభావితం అవుతాయని, వాటిలో 340 బి.ఫారాలు, ఆక్రమణలు ఉన్నాయన్నారు. మానవతా దృక్పథంతో బి.ఫారాలు, ఆక్రమణదారులకు నిర్మాణ నష్ట పరిహారాన్ని తొలివిడతగా 128 మందికి రూ.1.17 కోట్లు ఇస్తున్నామన్నారు. మిగిలిన వారికి కూడా ఇంజినీరింగ్ అధికారులు నష్ట పరిహార అంచనాలు పూర్తీ చేశాక ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బి.స్మితపద్మజ, ఎన్.బాలాజీ, ఏసిపి రెహ్మాన్, టిపిఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటనకు భారీ బందోబస్తు ఏర్పాట్లు

- హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడి
- 64 సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- 6వేల మంది పోలీసులతో బందోబస్తు
- అమరావతి చేరుకున్న కేంద్ర రక్షణ బృందాలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి మే 2వ తేదీన అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు అమరావతి రానున్న నేపధ్యంలో అక్కడి ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం రాష్ట్ర హెూమ్ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత , జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ పరిశీలించారు. ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తు వివరాలను మంత్రి కి వివరించారు. 64 సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని , పోలీసులతో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని హెూమ్ మంత్రికి తెలిపారు. అనంతరం రాష్ట్ర హెూమ్ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మీడియా వారితో మాట్లాడుతూ మే 2 వ తేదిన గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడి అమరావతి పనుల పున:ప్రారంభోత్సవానికి రావడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమానికి సంబంధించి పనులన్ని దాదాపు పూర్తి అయ్యాయని , ఆరువేల మంది పోలీసులతో పటిష్ట స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని , సీసీ టీవి కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కేంద్ర రక్షణ బృందాలు ఇప్పటికే రావడం జరిగిందన్నారు. కార్యక్రమానికి విచ్చేసి విఐపి లకు , ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. అమరావతి నిర్మాణం అనేది ఆంధ్ర ప్రజల కల అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ విభజన తరువాత అమరావతి రాజధానిగా శంఖుస్థాపన చేసుకుని సచివాలయం , అసెంబ్లీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ప్రజా వేదిక కూల్చివేతతో రాజధాని విధ్వంసానికి చర్యలు మొదలు పెట్టిందన్నారు. మూడు రాజధానులు అని ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నించిందన్నారు. కాని రాష్ట్ర ప్రజలు అమరావతి ప్రజలు , అమరావతే రాజధానికి వుండాలని కోరుకున్నారన్నారు. గత ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి తమ భూములను ఇచ్చిన రైతులపై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కు అమరావతి రాజధానికిగా వుండాలని కాంక్షతో ఈ రోజు ఎంతో వైభవంగా అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునః ప్రారంభించుకుంటున్నామంటే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల న్యాయపోరాటం, రాష్ట్ర ప్రజల కష్టం, రైతుల కష్టం, రాజధాని మహిళల ఆవేదన వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి సహకరించడం గొప్ప శు భ పరిణామమన్నారు. అమరావతి పున:నిర్మాణానికి గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడి గారి రావడాన్ని రాష్ట్ర ప్రజలందరూ పండుగ వాతావరణంలో జరుపుకోవడానికి సిద్దంగా వున్నారన్నారు. ప్రధాన మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి ఈ రోజు రావడం జరిగిందన్నారు. రాష్ట్రం నలుమూల నుండి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పకడ్బంధీ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మే 2 వ తేదిన రాజధాని అమరావతి పున: నిర్మాణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత రాష్ట్ర రాజధాని ఏంటి అని ప్రశ్న వస్తే సమాధానం లేదని, నేడు రాష్ట్ర రాజధాని అమరావతి అనే చెప్పుకునే విధంగా గర్వపడుతున్నామన్నారు. ఇందుకు దార్శనీయత కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నానన్నారు. రాజధాని పున:నిర్మాణ కార్యక్రమానికి విచ్చేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడికి స్వాగతం పలుకుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సుప్రజా , ఆర్ అండ్ బి ఎస్. ఈ శ్రీనివాస మూర్తి , రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఫ్రం... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 |
| ఎం.ఏడుకొండలు<br>సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి<br>సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి రిపోర్టర్<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | ఎస్.కె.రఫీ<br>చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 99493352147 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 800079075 | వి.వెంకటరెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 80191 99991 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| సి.హెచ్.ప్రసాద్<br>గుంటూరు సిటీ రిపోర్టర్<br>సెల్ : 8125309319 | పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | జి.బాలాజీ<br>తాడికొండ రిపోర్టర్<br>సెల్ : 9603424824 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 |
| తేళ్ల రవీంద్రబాబు<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 7396234032 | | | |

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.